క్లుప్తంగా

దూషిస్తే సహించబోం

ఏర్పేడు: వన్నెకుల క్షత్రియుడు, బీసీ మండల నాయకుడు కొంగర దామోధరం రెడ్డిని టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలతో దూషిస్తే సహించబోమని వైస్ ఎంపీపీ తిరుపతి జనార్ధన్‌రెడ్డి, వన్నెకుల క్షత్రియులు హెచ్చరించారు. మండలంలోని బండారుపల్లిలో ఆదివారం వన్నెకుల క్షత్రియులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ పోలింగ్ రోజున టీడీపీ నాయకులు దామోదరంరెడ్డిపై దాడిచేసి గాయపరచడం దారుణమన్నారు. కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియులు చంద్రారెడ్డి, జయచంద్రారెడ్డి, అంకిరెడ్డి, చిన్నమునిరెడ్డి, పద్మనాభరెడ్డి, దొరస్వామి, మునస్వామి పాల్గొన్నారు.

అవగాహనతోనే విజ్ఞానం


అబాకస్‌లో పతకాలు సాధించిన విద్యార్థులు

రేణిగుంట: చిన్నతనం నుంచే అవగాహనతో కూడిన చదువుల వల్ల విద్యార్థుల విజ్ఞాన వికాసం సాధ్యమవుతుందని ఇన్ఫాంట్‌జీసెస్ స్కూల్ ఫాదర్ సుసైనాధన్ అన్నారు. రేణిగుంట పాత చెక్‌పోస్ట్ సమీపంలోని స్కూల్‌లో ఆదివారం ధరణి అబాకస్ ఆధ్వర్యంలో మొదటి విడతలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పతకాలను ప్రదానం చేశారు.

రైతులను ఆదుకోండి

నారాయణవనం: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్దన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని పలు మండలాల్లో పంటలు చేతికొచ్చే దశలో వర్షాలకు నేలపాలై నష్టపోయారని తెలిపారు. ఒబ్బిడి చేసిన వేరుశనగ కాయలు పొలాలలోనే వర్షాలకు తడిచిపోయాయని, ప్రభుత్వం తక్షణం స్పందించి వరి, వేరుశనగ పంటలను కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

వార్షికోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నారాయణవనం: మండలంలోని పాలమంగళం ఉత్తరపుకండ్రిగలోని భద్రావతీ సమేత భావనారుషి ఆలయంలో వార్షిక ఉత్సవాలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న శనివారం సాయంత్రం విఘ్నేశ్వర పూజతో మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 26వ తేదీ ఆదివారం ఉదయం ఉత్సవర్లకు అభిషేకం, మధ్యాహ్నం ఆర్జిత కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేపట్టడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రాత్రి వ్యాఘ్రువాహన సేవలో స్వామివారి గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. చివరి రోజైన 27వ తేదీ ఉదయం మహానైవేద్యం అనంతరం సాయంత్రం చక్రస్నానంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్న బీజేపీ


నాగలాపురం ఎమ్మార్పీఎస్ కార్యవర్గం

పిచ్చాటూరు: ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ కో–కన్వీనర్ రాఘవయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నాగలాపురంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టం తెస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఇన్నేళ్లు అవుతున్నా హామీ నెరవేర్చకుండా మాట తప్పిందని ఆరోపించారు. అనంతరం నాగలాపురం ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దొరబాబును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ నరేంద్ర బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముళ్లచెట్ల తొలగింపు


ముళ్లపొదలను తొలగిస్తున్న యువకులు

బుచ్చినాయుడుకండ్రిగ: స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆదివారం సెలవురోజు కావడంతో యువకులు మండలంలోని కేటీరోడ్డు నుంచి వేణుగోపాలపురానికి వెళ్లే మార్గంలో ఇరువైపుల ఉన్న ముళ్లచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు. గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.


మేర్లపాక పొలాల్లో నేలకొరిగిన విద్యుత్ స్తంభం


దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

వడగండ్ల వాన బీభత్సం

- నేలరాలిన వరిధాన్యం.
- కూలిపోయిన విద్యుత్ స్తంభాలు
- ఆందోళనలో రైతులు

ఏర్పేడు: మండలంలో శనివారం అర్ధరాత్రి ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. వరి పంట చేతికొచ్చే సమయానికి కురిసిన ఈ వర్షంతో వరిధాన్యం నేల రాలింది. అంజిమేడు, పోతుమానిగుంట, చెన్నంపల్లి, కోబాక, మేర్లపాక, పల్లం, రాజులపాలెం, అముడూరు, కందాడు, ముసలిపేడు, మన్నసముద్రం, ఇసుకతాగేలి, మాధవమాల, పాతవీరాపురం తదితర గ్రామాల్లో రైతులు వరిపంటను వేశారు. ఈ వర్షంతో వరిధాన్యం నేల రాలింది. మేర్లపాక, ఏర్పేడు, మన్నసముద్రం, చిందేపల్లి గ్రామాల పొలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వారం రోజుల్లో ఒబ్బిడి చేసేందుకు సిద్ధంగా ఉన్న వరి పంట రంగు మారే పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ పొలాల్లో నీళ్లు చేరడంతో ఒబడ్డి కోసం రైతులు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. వరిధాన్యం రంగు మారితే వ్యాపారస్తులు, దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి రూరల్: మండలంలో శుక్రవారం నుంచి వర్షం కురుస్తోంది. అయితే శనివారం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి వందలాది ఎకరాలు వరి, వేరుశెనగ, నిమ్మ, పుచ్చతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఒక్కసారిగా కుదేలయ్యారు. రైతులు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన అసెంబ్లీ సమావేశాల కారణంగా విజయవాడలో ఉన్నారు. ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డికి ఫోన్‌చేసి అకాల వర్షాలు కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్లి పంటను పరిశీలించాలని చెప్పారు. వెంటనే ఆమె మండలంలోని అకాల వర్షానికి దెబ్బతిన్న గ్రామాలను పరిశీలించి రైతులను ఓదార్చి ఏయే గ్రామాల్లో ఎంత మేర నష్టం వాటిల్లిందో అడిగి తెలుసుకున్నారు. ఎంపేడు గ్రామంలో 200 ఎకరాలు, భీమవరంలో 150 ఎకరాలు, పోలి, వాంపల్లిలో 120 ఎకరాలు, ఆంజనేయపురం, మాదిరిపల్లిలో 30 ఎకరాలు, ఇనగలూరులో 100 ఎకరాలు, గోవిందరావుపల్లి 100 ఎకరాలు, మామిడిగుంటలో 105 ఎకరాలు, తిమ్మవరంలో 150 ఎకరాలు, వెలంపాడులో 100 ఎకరాలు, కలవగుంటలో 110 ఎకరాలు, మన్నవరం, సింహాలచలకండ్రిగ, కేపీచింతల, నిమ్మరాళ్లపల్లి గ్రామాల్లో 230 ఎకరాలు, రేపల్లి, మాదిరిపల్లి, రాజుగుంట, యార్లపూడి గ్రామాల్లో 170 ఎకరాలు, పాతగుంట, సూరావారిపల్లి, గంగలపూడి, ఎర్రమరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, ఓబులాయపల్లి గ్రామాల్లో 320ఎకరాలు, బీవీపురంలో 100 ఎకరాలు దెబ్బతిన్నట్లు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించినట్లు వివరించారు. తాను వెళ్లిన ప్రతి గ్రామంలో భారీగా నష్టం వాటిల్లిందని చెప్పారు. జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేటట్లు చూస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగోలు శ్రీనివాసులు రెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, ఊటా రమేష్ యాదవ్, సురేంద్రయాదవ్, నాగభూషణ్‌యాదవ్, భానుమూర్తియాదవ్, ప్రసాద్‌యాదవ్, శంకర్‌యాదవ్, వెంకటరత్నంయాదవ్, శివరాయల్, గుణ, నాగరాజురెడ్డి, దిలీప్, నరేష్, రాము, పెంచలయ్య, కోటి, చంద్రశేఖర్‌నాయుడు, రఘునాయుడు, నాగేశ్వరరావునాయుడు, మనోహర్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు, చిన్నమనాయుడు, వెంకటరమణయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

రైతన్నలకు తీరని నష్టం

పిచ్చాటూరు: పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో ఆదివారం సాయంత్రం వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం 5 గంటలకు భారీ వర్షంతో పాటు విపరీతమైన గాలి వీచింది. కాసేపటికి వడగండ్లు పడి కుండపోత వర్షం కురిసింది. దీనివల్ల మామిడి తోటల్లో పూత, పిందె రాలి తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. ఏడాదికి ఒకసారి చేతికి వచ్చే మామిడి పంట అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చాటూరు, నాగలాపురం రోడ్లన్నీ జలమయమయ్యాయి.

వరదయ్యపాళెంలో భారీ వర్షం

వరదయ్యపాళెం: ఉపరితల ఆవర్తన ప్రభావంతో మండలంలో 3 రోజులుగా భారీ వర్షం కురిసింది. ఆదివారం ఉదయం నుంచే చిరుజల్లులతో ప్రారంభమై సాయంత్రం 6 గంటల సమయంలో గంట పాటు భారీ వర్షం కురిసింది. దీంతో పొలాలు, రోడ్లు జలమయమయ్యాయి. కాలువలు, వంకల్లో వర్షపునీరు పోటెత్తింది. అంబికాపురం, లోలెవల్ కాజ్‌వే వద్ద వర్షపు నీరు రోడ్డుపైకి పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఇంటిపై పిడుగుపాటు

వెదురుకుప్పం: మండలంలోని ఎర్రగుంటపల్లెకు చెందిన ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై ఆదివారం వేకువజామున పిడుగు పడింది. తెల్లవారుజామున కావడంతో అంతా గాఢనిద్రలో ఉండగా పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులు భయకంపితులయ్యారు. ఈ ఘటనలో ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. పిడుగు పడే సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ఇంట్లో ఉన్న విద్యుత్ మీటర్లు, స్విచ్‌బోర్డులతో పాటు గ్రామంలోని కొన్ని ఇళ్లల్లో టీవీలు కూడా కాలిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మండలంలో ఆదివారం మోస్తరు వర్షం పడింది.


పోతుమానిగుంటలో రాలిన వరిధాన్యం


వరదయ్యపాళెం మండలం అంబికాపురం వద్ద రాళ్లకాలువపై ప్రవహిస్తున్న వర్షపునీరు


వరదయ్యపాళెంలో కురుస్తున్న వర్షం


పిచ్చాటూరులో ఎడతెరిపిలేని వర్షం

పంటలపై అడవి పందుల దాడి


అడవిపందులు ధ్వంసం చేసిన పంటను చూపుతున్న రైతు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కుక్కంబాకం గ్రామంలో అడవిపందులు పంటలను ధ్వంసం చేస్తూ నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కంబాకం గ్రామం అటవీ ప్రాంతానికి ఆనుకుని 165 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ భూముల్లో పంటలు సాగు చేశారు. అయితే అడవిపందులు రాత్రిళ్లలో పంటలపై పడి ధ్వంసం చేస్తున్నాయి. అప్పులు చేసి వేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో పందులు పంటలను నాశనం చేయడంతో రైతులు దిక్కుతోచక నానా అవస్థలు పడుతున్నారు. పందుల బెడదతో కొంతమంది రైతులు పంటలను వేయకుండా మానుకున్నారు. పంటలు వేసిన రైతులు పందుల దాడిచేస్తాయని భయపడి రాత్రివేళ పంటల వద్దకు వెళ్లలేకపోతున్నారు. గురువారం అర్ధరాత్రి గురునాథంకు చెందిన 5 ఎకరాల్లోని వేరుశేనగ పంటను పందులు పూర్తిగా ధ్వంసం చేశాయి. అధికారులు పందులను పొలాల్లోకి రాకుండా చర్యలు తీసుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు వాపోతున్నారు. పడమటి మండలాల్లో మాదిరిగా అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకోవడానికి సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్‌ను పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన


ఏర్పేడు: నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న గున్నేరి కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి పరిశీలించారు. మూడు రోజులుగా వీచిన గాలులు, వడగండ్లవానకు మండలంలోని ఏర్పేడు, అంజిమేడు, చెన్నంపల్లి, మేర్లపాక, మన్నసముద్రం, ఎండీపుత్తూరు, కోబాక, ఇసుకతాగేలి, పాతవీరాపురం, చిందేపల్లి తదితర గ్రామాల వ్యవసాయ పొలాల్లో వరిపంట నేలకొరిగి ధాన్యం రాలిపోయి రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి పరిహారం కోసం వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, సర్పంచ్ రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు కూనాటి రమణయ్య, మునిరత్నంరెడ్డి, నాయకులు వేణు, వేలాయుధం, మునికృష్ణారెడ్డి, చెంగల్రాయులు, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందీశ్వరునికి ప్రత్యేక పూజలు


ప్రదోష పూజల్లో పాల్గొన్న భక్తులు

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటపల్లి శ్రీ పల్లికొండేశ్వరాలయంలో త్రయోదశిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం నందీశ్వరునికి ప్రదోష పూజలు ఘనంగా నిర్వహించారు. పక్షం రోజులకు ఒకసారి వచ్చే త్రయోదశి నాడు ఈ ఆలయంలో శివునికి ప్రీతిపాత్రుడైన నందీశ్వరునికి ప్రదోష పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆలయంలోని స్వయంభు శ్రీ వాల్మీకేశ్వర స్వామికి అభిముఖంగా ఉన్న నందీశ్వరునికి పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, చందనం, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాలు నడుమ నందీశ్వరునికి కొబ్బరి కాయలు కొట్టి కర్పూర హారతులు పట్టారు. అంతకుముందు ఆలయంలో కొలువుదీరిన శ్రీ మరగదాంబిక సమేత వాల్మీకేశ్వర స్వామి, మంగళాదేవి సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి, దాంపత్య దక్షిణామూర్తి, రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. చివరగా శివపార్వతుల ఉత్సవ మూర్తులను ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు.


నంది విగ్రహానికి అభిషేకం చేస్తున్న అర్చకులు


సురుటపల్లిలో శివపార్వతుల ప్రాకారోత్సవం

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట ఉన్నత పాఠశాలలో ఆదివారం తిరుపతి డీబీఆర్, ఎస్కే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పాపానాయుడుపేట, బీసీ కాలనీ, చెన్నంపల్లి, మర్రిమంద, పెన్నగడం, పెనుమల్లం, వికృతమాల తదితర గ్రామాల నుంచి వచ్చిన 150 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ నాయకుడు కరుణాకరన్, డాక్టర్లు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తులసీరాం, మధుకృష్ణారెడ్డి, శిరీషారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పరీక్ష చేస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

గ్రామ పంచాయతి కార్యాలయము, రేణిగుంట

రి.క.నెం. 47/2023 తేది. 19.03.2023

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, 2023-24 సంవత్సరమునకు అనగా 01.04.2023 నుండి 31.03.2024 వరకు రేణిగుంట గ్రామ పంచాయతికి చెందిన 1) వారపు సంత 2) దినసరి కూరగాయల మార్కెట్టు 3) బస్టాపు (లోడింగ్/అన్‌లోడింగ్)లకు రుసుములు వసూలు చేసుకొను హక్కును మరియు 1) గాంధీ మండపము ప్రక్కన రూములు -3, 2) ఏ.పి.యస్.ఆర్.టి.సి. బస్టాండు వద్ద నిర్మించిన 08 రూములు 3) పోస్టాఫీసు ఎదురుగా నిర్మించిన -04 రూములు మరియు ఏ.పి.యస్.ఆర్.టి.సి. బస్టాండు పడమర వైపు సర్వే నెం.796/2లో గల ఏడు (07) భాగములు అనుభవించు హక్కును అద్దెకు ఇచ్చుటకు తేది. 25.03.2023 శనివారము ఉదయం 11.00 గంటలకు రేణిగుంట గ్రామ సచివాలయం-01 కార్యాలయ ఆవరణములో పంచాయతి కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము వేయబడును. వేలము నందు పాల్గొను వారు ఈ క్రింది తెలిపిన వివరముల మేరకు ధరావత్తు మరియు సాల్వెన్సీ హాజరుపరచి వేలము నందు పాల్గొనవలెను.

క్ర.సం.	గుత్త వివరములు	సాల్వెన్సీగాని ఇంటి వాల్యుయేషన్ గాని వున్నవారు చెల్లించవలసిన ధరావత్తు	సాల్వెన్సీగాని ఇంటి వాల్యుయేషన్ గాని లేనివారు చెల్లించవలసిన ధరావత్తు	సాల్వెన్సీగాని ఇంటి వాల్యుయేషన్ గాని సర్టిఫికేట్ పొందవల్సిన మొత్తం	కాల పరిమితి
1	వారపు సంత	600000.00	1000000.00	12,00,000.00	01.4.2023 నుండి 31.3.2024
2	దినసరి కూరగాయల మార్కెట్	500000.00	800000.00	1000000.00	01.4.2023 నుండి 31.3.2024
3	బస్టాపు (లోడింగ్/అన్‌లోడింగ్) (APSRTC, ఏ.పి. టూరిజం, ప్రభుత్వ వాహనములు, వైట్ బోర్డు వాహనములకు రుసుము మినహాయించబడినది.)	500000.00	800000.00	1000000.00	01.4.2023 నుండి 31.3.2024
4	గాంధీ మండపము ప్రక్కన రూము-03 (ఒక్కొకటికి) గమనిక: 02వ రూము వాలంటీర్లకు (రూము నెం.03ను డ్వాక్రా మహిళకు కేటాయించబడినది)	65000.00	150000.00	200000.00	01.4.2023 నుండి 31.3.2024
5	ఏ.పి.యస్.ఆర్.టి.సి. బస్టాండు వద్ద నూతనముగా నిర్మించిన 08 రూములు (గమనిక: 07వ రూము) ఎస్.సి. కులమునకు కేటాయించబడినది)	65000.00	150000.00	200000.00	01.4.2023 నుండి 31.3.2024
6	పోస్టాఫీసు ఎదురుగా రూములు -04, (03 రూములు పొడవు X వెడల్పు 28.6"x X 8.08"x) 01 రూము పొడవు X వెడల్పు 12" x X 6.09"x (మెట్లు క్రింద కలుపు)	65000.00 40000.00	150000.00 75000.00	200000.00 100000.00	01.4.2023 నుండి 31.3.2024
7	ఏ.పి.యస్.ఆర్.టి.సి. బస్టాండు పడమర వైపు సర్వే నెం.796/2లో గల ఏడు (07) భాగములు	65000.00	150000.00	200000.00	01.4.2023 నుండి 31.3.2024
8	గ్రామ పంచాయతీకి సంబంధించిన కాలిపోయిన [illegible]	20,000.00	--------	--------	01.4.2023 నుండి 31.3.2024
9	2022-2023 పారిశుద్ధ్య పరికరములు సరఫరా చేయుట	40,000.00	--------	--------	01.4.2023 నుండి 31.3.2024
10	2022-2023 రక్షిత నీటి పరికరములు సరఫరా చేయుట	40,000.00	--------	--------	01.4.2023 నుండి 31.3.2024
11	2022-2023 వీధి దీపములు మరియు పరికరములు సరఫరా చేయుట	40,000.00	--------	--------	01.4.2023 నుండి 31.3.2024
12	2022-2023 వీధి దీపములు మరమ్మత్తులు చేయుట	20,000.00	--------	--------	01.4.2023 నుండి 31.3.2024
13	పాడైపోయిన నిరుపయోగంగా వున్న ఎలక్ట్రికల్ సామాన్లు మరియు పాడైపోయిన ప్రజారోగ్య పరికరములు, పాత దినపత్రికలు	20,000.00	--------	--------	--------
14	ప్రకటనల రుసుములు వసూలు చేయుట	150000.00	--------	--------	01.4.2023 నుండి 31.3.2024

వేలపు షరతులు: 1) వేలము నందు పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీలు ఉండరాదు. 2) వేలము ధరావత్తు చెల్లించని వారు వేలములో పాల్గొనుటకు అనర్హులు. 3) [illegible] సర్క్యులర్ నెం.3/2003 ఎస (పం) తేది.03.02.2003 నందు 2021-22 సంవత్సరమునకు [illegible] మొత్తమును (07) ఏడు రోజుల లోపల చెల్లించవలెయును. [illegible] 4) వేలము షరతులకు ఒప్పుకొన్న వారు మాత్రమే వేలములో పాల్గొనవలెను. 5) గుత్తదారుడు తన సొంత ఖర్చుతో రూ.100/-లు స్టాంపు పేపరు [illegible] 6) వేలము పంచాయతి కార్యదర్శిగాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును. 7) వేలము రద్దు పరచుటకు గాని లేక వాయిదా వేయుటకు గాని వేలము వేయు అధికారికి అధికారము కలదు. 8) [illegible] 9) [illegible] 10) వేలపు పాట మొత్తమునకు వేలపు పాటదారుడు 2% శాతము అదనపు స్టాంపు డ్యూటీ చెల్లించవలెయును. 11) వేలపు పాట మొత్తమునకు వేలపు పాటదారుడు 18% శాతము అదనపు జి.యస్.టి. (G.S.T) చెల్లించవలెయును. 12) [illegible] 13) [illegible]

గమనిక: 1) వేలము పాటలో పాల్గొను వారు ధరావత్తు మొత్తమును SBI [illegible] నందు [illegible] D.D. రూపమున పంచాయతి కార్యదర్శి, రేణిగుంట పేరు మీద తీసి వేలపు పాటలో పాల్గొనవలెయును. నగదు స్వీకరించబడదని తెలియజేయడమైనది. 2) [illegible]

శ్రీ టి.విజయ భాస్కర్
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి రేణిగుంట

శ్రీ ఆర్. నరేషం
సర్పంచు
గ్రామ పంచాయతి రేణిగుంట